సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,18 ఆగస్టు 2024

గొల్లప్రోలులో ఎక్స్‌ప్రెస్ రైళ్లు హాల్టును పునరుద్ధించాలి

- కాకినాడ ఎంపీకి వినతి పత్రం

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గడచిన కొంత కాలం క్రితం గొల్లప్రోలు రైల్వే స్టేషన్‌లో హాల్టు రద్దు చేసిన ఎక్స్ప్రెస్ రైళ్ల హాల్టును పునరుద్ధరించాలని స్థానిక వ్యాపార సంస్థలు ప్రయాణికుల సంఘం ప్రతినిధులు దంగేటి రామకృష్ణ, పడాల బాలరాజు కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందించారు.కొంతకాలం నుండి రూ.3 కోట్ల 10లక్షలతో రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు చేపట్టారని తెలియపరిచారు.దీనిలో భాగంగా నూతన రైల్వే స్టేషన్ భవన నిర్మాణం 1, 2, 3 ప్లాట్‌ఫారం మెట్ల ఆధునీకరణ ఎత్తు విస్తరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ పనులు ప్రారంభానికి ముందు గొల్లప్రోలు రైల్వే స్టేషన్లో సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లు బొకారో, సింహాద్రి, రాయగడ పాసింజర్, సాధారణ రైళ్లు, ఎక్స్‌ప్రెస్ రైళ్లు హాల్టును రైల్వే అధికారులు రద్దు చేశారని ప్రతినిధులు ఎంపీ కి వివరించారు. అప్పట్లో దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డిఆర్ఎం జనరల్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగిందని, దీనిలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఆధునికరణ పనులు పూర్తయిన వెంటనే గొల్లప్రోలు రైల్వే స్టేషన్ కు హాల్టు కల్పిస్తామని అధికారులు చెప్పినట్టుగా వివరించారు. కాకినాడ ఎంపీ ఉదయ్ ను కలిసినవారిలో రేకాటి నాగేశ్వరరావు, బొజ్జ ప్రసాద్, పడాల బాలరాజు, గోడకుర్తి శ్రీను మర్యాదపూర్వకంగా ఎంపీకి సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గొల్లప్రోలులో సూపర్ ఫాస్ట్ ఆగే విధంగా చర్యలు అమలుపరచాలని కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాసన్‌ను కోరారు.

"గ్రామీణ వైద్యానికి".. గ్రహణం పడుతుందా..?

- ఆరోగ్యమందిర్(విలేజ్ హెల్త్ క్లినిక్)లపై అధికారుల అజమాయిషి ఏది..?
- వాటికి కేటాయించిన మందులు, ఫర్నిచర్ ఎక్కడ..?
- రికార్డులు కూడా మెయింటైన్ చేయని వైనం
- మందులు ఎక్స్పైర్ అయినా పట్టించుకోని తీరు
- పాము కాటుకు గురయితే ఏరియా ఆసుపత్రికే...

పెరవలి, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఇంటి వద్దనే వైద్యం అందించాలని సదుద్దేశంతో ప్రారంభించిన వికసిత్ భారత్ అనే ప్రోగ్రాంలో భాగంగా ఆయుష్మాన్ భారత్ పథకంలో ప్రతి గ్రామంలోని సచివాలయంలో హెల్త్ వెల్నెస్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వీటినే ప్రస్తుతం ఆరోగ్య మందిర్ లుగా పేరు మార్చడం జరిగింది. బీఎస్సీ నర్సింగ్ చదివిన వారిని వీటిలోకమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌లుగా నియమించడం జరిగింది. వీరు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఆరోగ్య మందిర్లో విధులు నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తూ ఉండాలి.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎంబిబిఎస్ చదివిన డాక్టర్లు ఇద్దరు ఉన్నప్పటికీ కూడా అక్కడ ఇవ్వని ఎక్విప్మెంట్ ఇక్కడ ఇవ్వటం జరిగింది.ఉదాహరణకి 105 డ్రగ్స్ హెల్త్ వెల్నెస్ సెంటర్ కు ఇవ్వడం జరిగింది.15డయాగ్నొస్టిక్స్ ల్యాబ్‌టెస్ట్ కిట్లు ఇవ్వడం జరిగింది.డెంటల్,గర్భిణీ స్త్రీలను పరీక్షించే ఎక్విప్మెంట్ ఫ్రిజ్ కంప్యూటర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫర్నిచర్ లక్షలాది రూపాయలు పెట్టి ఇవ్వడం జరిగింది. క్రానిక్ డిసీజెస్ ఉన్నవారికి అనగా బీపీ, షుగర్ వంటి వ్యాధిగ్రస్తులకు ఒక నెలకు సరిపడా మందులు ఉచితంగా ఇచ్చే కార్యక్రమం ఏర్పాటు ఉంది.అంతేకాకుండా యాంటినాటల్, పోస్ట్ నాటల్, బీపీ ఆపరేటర్స్, డెంటల్ ఎక్విప్మెంట్ ఇతర సాధారణ వ్యాధులకు సంబంధించిన ఎక్విప్మెంట్ అంతా సమకూర్చారు. దానికి సరిపడా సిబ్బందిని కూడా రిక్రూట్మెంట్ చేశారు వీటి కోసం ప్రభుత్వ భవనాలు కూడా కట్టించడం జరిగింది. ప్రభుత్వ భవనాలు లేనిచోట్ల ప్రైవేటు భవనాలు అద్దెకి తీసుకుని నడిపే విధంగా కూడా ఏర్పాటు చేస్తున్నారు. అయినప్పటికీ కూడా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఈ క్లినిక్లు నిర్వహించవలసి ఉన్నప్పటికీ కూడా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఎవ్వరూ ఆ సమయాలు పాటించటం లేదు. ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం ప్రకారం గ్రామంఅంతా ఆరోగ్య పరీక్షలు నిర్వహించవలసి ఉన్నప్పటికీ నెలకు రెండుసార్లు వచ్చే 104 వచ్చినప్పుడు మాత్రమే పరీక్షలు చేస్తున్నారని మిగతా సమయాల్లో వారి ఆచూకీ కనబడటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఎం ఎల్ హెచ్ పిలు గ్రామంలో స్థిరంగా ఉండి గ్రామ ప్రజలందరికీ సేవలుఅందించవలసినప్పటికీ 104 సిబ్బంది గుర్తించిన వారికే వీరు కూడా మందులు ఇస్తున్నారని వీరు అదనంగా చేసిందేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వ వైద్య రంగం అనేది మూడు దశలుగా ఉండాలని ఒక కార్యాచరణ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామస్థాయిలో అంటే సచివాలయం స్థాయిలో ఈ విలేజ్ హెల్త్ క్లినిక్లు ఏర్పాటు చేయడం అలాగే రెండో దశలో ఫస్ట్ రిఫరల్ యూనిట్ గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆ తర్వాత ఇతర రిఫరల్ కేంద్రాలు ఏరియా ఆసుపత్రులు కమ్యూనిటీ సెంటర్లు డిస్ట్రిక్ట్ హాస్పిటల్ పనిచేస్తున్నాయి. ప్రతిగ్రామంలో ఉన్న రోగి గ్రామస్థాయిలో ముందు విలేజ్ హెల్త్ క్లినిక్‌లో చూపించుకుని అక్కడ వారికి సరిపడా వైద్యము అందనప్పుడు వారిని ఇతర సేవలు కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి పంపించవలసి ఉంది అక్కడ కూడా వారికి వారి రోగానికి తగ్గ వైద్య సదుపాయాలు లేనప్పుడు మాత్రమే ఈరిఫరల్ ఆస్పత్రికి తరలించవలసి ఉందికానీఈకిందరెండువ్యవస్థలు సరిగాపనిచేయకపోవడం వలన రిఫరల్ ఆసుపత్రిలో ఒత్తిడి పెరుగుతూ ఉంది. అందు మూలంగా అక్కడ వైద్య సేవలు కొరత ఏర్పడుతుంది. కాబట్టి ప్రాథమిక విలేజ్ హెల్త్ క్లినిక్ స్థాయిలో 106 రకాలు మందులు 15 రకాలు డయాగ్నెట్ టెస్ట్ లు ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 160 రకాలు మందులు 62 రకాలు డయాగ్నొస్టిక్ టెస్టులు ఉన్నప్పటికీ కూడా చిన్నచిన్న రోగాలకి కూడా రిఫరల్ ఆసుపత్రికి పంపిస్తున్న మూలంగా అక్కడ ఒత్తిడి ఏర్పడి నిజమైన పెద్ద జబ్బులతో బాధపడే వాళ్లకు వైద్య సేవలు సక్రమంగా అందించబడట్లేదు చాలా మంది ఇబ్బం దులకు గురవుతున్నారు.

కాబట్టి గ్రామీణ వైద్యంలో ఈ ఆరోగ్య మందిర్‌లను బలోపేతం చేయాలని అక్కడ పనిచేస్తున్న వ్యక్తులపై అధికారుల అజమాయిషి ఉండాలని ఎక్స్పైర్ అయిన మందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులు వృధా కాకుండా చూడాలని అక్కడ పనిచేసే సిబ్బంది నిర్ణీత సమయాలలో విధి నిర్వహణలో ఉండేటట్టు అధికారుల పర్యవేక్షణ ఉండాలని వైద్య సేవలు సక్రమంగా ఉండేటట్లు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అయితే కొన్ని చోట్ల ఎమ్మె ఎల్ హెచ్ పిలు ప్రజలతో మమేకమై పనిచేస్తూ అత్యవసర సమయాల్లో పాము కాటు కుక్కకాటులకు గురైన రోగులకుఅండగా నిలబడుతున్నసంగతి అక్కడ క్కడ ఉన్నప్పటికీ ఎక్కువ శాతం మంది విధులకు సరిగా హాజరుకాని సంగతి కూడా ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండాలని ధ్యేయంతో ఈఆరోగ్యమందిర్‌లకు అత్యాధునిక ఎక్విప్మెంట్స్ సమకూర్చారని అవి నిరుపయోగం కాకుండా చూడాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన పరికరాలను మందులను సక్రమంగా వినియోగించి రికార్డులు సక్రమంగా మైంటైన్ చేయాలని" గ్రామీణ వైద్యానికి గ్రహణంపట్టకుండా" చూడాలని వికసిత్ భారత్ ఆయుష్మాన్ భారత్ పథకాలు విజయవంతం అయ్యేవిధంగా పనిచేయాలని ప్రజలఅందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చూడాల్సినబాధ్యత మనఅందరిపై ఉంది అనడంలో సందేహమే లేదు.

కృష్ణవరంలో ఎస్ఎంసి చైర్మన్‌గా ఎన్నికైన దానే రాజ

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కృష్ణవరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వి.హేమలత ఆధ్వర్యంలో శనివారం విద్యా కమిటీ ఎన్నిక జరిగినది. విద్యా కమిటీ చైర్మన్‌గా పోటీ చేసిన దానే రాజుకు 25 ఓట్లకు 24 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. దాంతో విద్యా కమిటీ చైర్మన్‌గా దానే రాజు ను నియమించాగా, వైస్ చైర్మన్ గా చిచ్చుడి మమత ఎన్నికయ్యారు. విద్యా కమిటీ చైర్మన్ గా ఎన్నికైన దానే రాజును గ్రామస్తులు చిచ్చుడి మల్లికార్జున్ రావు, దానే ఆటో రాజు, సున్నం హరీష్, దానే రాము, టిడిపి నాయకులు బొల్లా పుల్లయ్య, దాసరి పెద్దబాబు, ఏసుపాక బాలాజీ, బొల్లా ప్రసాద్, దానే ప్రసాద్ గ్రామస్తులు అభినందించారు.

క్షేత్రస్థాయిలో రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల తహశీల్దారులతో సమావేశంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్

కాకినాడ, మేజర్ న్యూస్ : క్షేత్రస్థాయిలో ఉన్న రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో ప్రతివారం అందిన అర్జీల పరిష్కారం, భూ సమస్యలు, బరియల్ గ్రౌండ్, డంపింగ్ యార్డ్‌లకుఅవసరమైన స్థలంగుర్తింపు, భూసేకరణ వంటి అంశాలపై ఆర్డీవోలు, అన్ని మండల తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్. భావన, ఇతర అధికారులతో కలిసి సమావేశంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయి అధికారులు పని చేయాలన్నారు. ఎన్నికల విధులు అనంతరం తహసీల్దార్లు అందరూ తిరిగి జిల్లాలో బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందినఅర్జీలపై పెట్టాలన్నారు. అర్జీలపై ప్రతి 15 రోజులకు అందిన అర్జీలపై సమీక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రధానంగా మండల స్థాయిలో ఉన్న రెవిన్యూ అంశాలు పరిష్కరించడంతో పాటు బరియల్ గ్రౌండ్, డంపింగ్ యార్డు, ఎస్డబ్ల్యూపీసీలకు అవసరమైన స్థలం గుర్తింపు, భూసేకరణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్ కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఇట్ల కిషోర్ జే.సీతారామరావు, కాకినాడ ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి పీ.త్రీనాథరావు, అన్ని మండల తహశీల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

- గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : మండల పరిధి ఆయా సచివాలయాల్లో విధులు నిర్వర్తించే మహిళా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గొల్లప్రోలు ఎస్సై ఎం.రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం గొల్లప్రోలు మండల పరిధిలో సచివాలయం మహిళ పోలీసులతో గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ ఆయా సచివాలయాల పరిధిలో విధులు నిర్వర్తించే మహిళ పోలీసులు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టాలన్నారు. ప్రజల మధ్య తలెత్తే చిన్న చిన్న పోలీస్ స్టేషన్ వరకు రాకుండా పెద్దల మధ్య పెట్టి పరిష్కరించాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందివ్వాలని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. అసాంఘికారికలాపాలకు తావు లేకుండా వ్యవహరిస్తూ ప్రజలతో సమన్వయంగా వ్యవహరించాలని సూచించారు.

శ్రీ సత్యదేవుని దర్శించుకున్న ప్రముఖ ప్రవచన కర్త నండూరి శ్రీనివాసరావు

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రము శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దర్శనార్థం ప్రముఖ ప్రవచన కర్త నండూరి శ్రీనివాసరావు కుటుంబ సమేతముగా సత్యదేవుని సన్నిధికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీ స్వామివారి శేష వస్త్రమును, శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.

కోల్‌కత్తా పిజి వైద్యరాలి హత్య కేసులోని నిందితులను కఠినంగా శిక్షించాలి

- కాకినాడ ఐడిఏ సభ్యుల ఆందోళన

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన కోల్‌కత్తా వైద్యరాలి హత్య కేసు విచారణ త్వరితగతిన చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని కాకినాడ ఐఎంఏ జిడిఏ జూడాలు చేపట్టిన నిరవధిక సమ్మెకు కాకినాడ ఐడిఏ సభ్యులు మద్దతు ప్రకటించారు. కాకినాడ ఐడిఏ అధ్యక్షుడు డా. నాగేంద్ర మాట్లాడుతూ ఒక మహిళా వైద్యురాలు డ్యూటీ లో ఉండగా ఆమె పైన జరిగిన హత్యాచారం భారత జాతి యావత్తు సిగ్గుపడే సంఘటన అని అన్నారు. రాష్ట్ర ఐడిఏ కన్వీనర్ డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సంఘటన మనసున్న ప్రతి ఒక్కరికీ తీవ్ర మనస్తాపం కలిగిస్తుందని, ఈ పాశవిక చర్యలో పాత్ర పోషించిన ఎంత పలుకుబడిగల వారున్నా శిక్ష పడేలా చేయాలని కోరారు. మహిళలను పూజించే భారతదేశంలో మహిళల పట్ల కొన్ని మానవ మృగాల చేస్తున్న పైశాచిక చేష్టల వలన ఆడపిల్లలకు వారి తల్లిదండ్రులకు అరక్షణా భావం కలుగుతుందని, మహిళలు వైద్యుల రక్షణ కొరకు కఠినమైన చట్టాలు తీసుకురాకపోతే సమాజంలో మహిళల పాత్ర మళ్ళీ ఇంటికే పరిమితమైపోతుందని ఆందోళన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో డా.రఘురామ్, డా.సిరాజ్, డా. మనోజ్, డా.కిరణ్, డా.దీపిక, డాసాయిమాన్విత, డా.జ్యోతి, డా. జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : కోల్ కతా హత్యాచారం ఘటనకు సంబంధించి దోషులను కఠినంగా శిక్షించాలని రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని వైద్యాధికారులు, సిబ్బంది డిమాండ్ చేశారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది శనివారం విధులు బహిష్కరించి, ఈ ఘటనకు నిరసనగా ఆందోళన నిర్వహించారు. అత్యవసర కేసులకు ఇబ్బందులు కలగకుండా ఓపి సేవలు బంద్ చేశారు.

రంపచోడవరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది విధులు బహిష్కరించి ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. కోల్‌కతా ఘటనపై కేంద్రం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు వెంటనే స్పందించి వైద్యురాలు హత్యాచార ఘటనపై విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న వైద్యులకు, సిబ్బందికి ముఖ్యంగా మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్లు సిబ్బంది ఆందోళన కారణంగా పలుచోట్ల వైద్య సేవలకు అంతరాయం కలిగింది. కొన్ని మండలాల్లో ప్రైవేట్ వైద్యులు, సిబ్బంది సైతం ఆందోళన చేసారు.

జెఎన్టీయుకెలో అంతర్గత బదిలీలు

- ఉత్తర్వులు జారీ చేసిన ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్

కాకినాడ, మేజర్ న్యూస్: జెఎన్‌టియుకె యూనివర్శిటీలో పరిపాలనా సంస్కరణల్లో భాగంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు పలువురు అధికారులను అంతర్గత బదిలీలు చేస్తూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్ శనివారం ఉత్తుర్వులు జారీ చేశారు.

యుసిఇకె ఈఈఈ విభాగం ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.సి.హెచ్.సాయిబాబును జెఎన్‌టియుకె అనుబంధ కళాశాలల్లోని తల్లిదండ్రులు లేని విద్యార్థులను దత్తత తీసుకుని వారి బాగోగులను చూసేందుకుగాను నూతనంగా ఏర్పాటుచేసిన కల్చర్ & ఆర్పన్ అవుట్‌రీచ్ డైరెక్టరేట్‌కు ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గాను, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్)గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ. యు.వి.రత్న కుమారిని ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గాను, యుసిఇకె ఈఈఈ విభాగం ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.ఎం.నాగేశ్వరరావును యూనివర్శిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (యుజి)గా నియమించారు. అదేవిధంగా జెఎన్‌టియుకె ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించిన ప్రొ. ఎం.స్వరూపారాణిని యుసిఇకె ఇన్‌ఛార్జి వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్)గాను, యుసిఇకె మ్యాథమెటిక్స్ విభాగం ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.జి.వి.ఎస్.ఆర్.దీక్షితులను యుసిఇకె ఇన్‌ఛార్జి వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) గాను నియమించారు.యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈఈఈ విభాగం ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ. కె.వెంకటరెడ్డిని ఈఈఈ విభాగాధిపతిగాను, ఇప్పటివరకు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (యుజి)గా విధులు నిర్వర్తించిన ప్రొ.ఎన్. రామకృష్ణయ్యను యుసిఇకె సిఎస్ఈ విభాగాధిపతిగాను, ఐఎస్‌టిలోని స్కూల్ ఆఫ్ ఎవియానిక్స్ విభాగాధిపతిగా విధులు నిర్వర్తించిన ప్రొ. ఎం.శైలజను యుసిఇకె ఈసిఈ విభాగం ప్రొఫెసర్‌గాను, ఐఎస్‌టిలోని స్కూల్ ఆఫ్ నానో టెక్నాలజీ విభాగాధిపతిగా విధులు నిర్వర్తించిన ఎం.కుమారస్వామిని యుసిఇకె మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్‌గాను, యుసిఇకె సిఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న డా. ఎన్.ఎస్.ఎస్.ఎన్.ఎన్.ఉషాదేవిని యూనివర్శిటీ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (ఏసిఈ)గా నియమించారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి డైరెక్టర్‌లను, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (యుజి), యుసిఇకె ఇన్‌ఛార్జి వైస్‌ప్రిన్సిపాల్స్‌ను, ఏసిఈ, విభాగాధిపతులను రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, యూనివర్శిటీ అధికారులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు అభినందించారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం చెయ్యాలి

- నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసేలా వారం వారం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.

శనివారం గృహ నిర్మాణ పనులు పురోగతి, ఉపాధి హామీ పని దినాల పెంపు, అర్జీల పరిష్కారం, ఎస్డబ్ల్యూపీసీ షేడ్స్ నిర్మాణం, హౌస్ హోల్డ్ పల్స్ సర్వే తదితర అంశాలపై అన్ని మండల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లుతో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ .. కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన, హౌసింగ్, డీఆర్డీఏ, డ్వామా, పంచాయతీ, జిల్లా పరిషత్తు ఏపీఈపీడీసీఎల్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఇందుకు వారం వారం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు క్షేత్రస్థాయిలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. లబ్ధిదారులకు ఎస్.హెచ్.జీ రుణాలు మంజూరు చేసి గృహ నిర్మాణ పనులు ముందుకు సాగేలా చూడాలని ఆయన తెలిపారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధాన పరమైన ఆర్థిక అంశాలు మినహా మిగిలిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉపాధి హామీ పనిదినాల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలకు (ఎస్డబ్ల్యూపీసీ) సంబంధించి రెండు నెలలు లక్ష్యం నిర్దేశించుకుని అక్టోబర్ రెండు నాటికి జిల్లాలో అన్ని ప్రాంతాల్లో వినియోగంలోకి తీసుకురావాలన్నారు.

తాగునీరుకు సంబంధించి జిల్లాలో నిర్వహిస్తున్న హౌస్ హోల్డ్ పల్స్ సర్వే సక్రమంగా నిర్వహించి, సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ట్రైని కలెక్టర్ హెచ్ఎస్.భావన, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, సీపీవో పీ. త్రీనాథ్, జెడ్పీ డిప్యూటీ సీఈవో ఎం.రామ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం.మల్లిఖార్జునరావు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ ఎం.భారతి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం-2024కు దరఖాస్తుల ఆహ్వానం

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్, పురపాలక యాజమాన్యాలు మరియు APREIS, APSEREIS, APTWREIS, APMS మరియు అన్ని ఇతర యాజమాన్యాలు (ప్రైవేట్ యాజమాన్యం తప్ప) యందు గల ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తూ కనీసం15సంవత్సరములు టీచింగ్ అనుభవంగల అన్ని కేటగిరీలకు చెందిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు జిల్లా స్థాయి ఉపాధ్యాయ పురస్కారం 2024 (District Best Teacher Awards-2024) అవార్డ్స్‌కి deveg.org వెబ్ సైట్ నందు ఉంచబడిన నియమ నిభందనలు అనుసరించి అర్హత గల ఉపాధ్యాయులు వెబ్ సైట్ నందు ఉంచబడిన అప్లికేషను చెక్ లిస్ట్ పూరించి ది. 28.08.2024 లోపు సంబంధిత తనిఖీ అధికారుల ద్వారా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము, కాకినాడ జిల్లా వారికి సమర్పించవలసినదిగా జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

విపత్తుల్లో జాగ్రత్తలపై అవగాహన సదస్సు

కాకినాడ, మేజర్ న్యూస్ : విపత్తుల సమయంలో స్పందించాల్సిన తీరుపై తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన సదస్సు జరిగినది. సోమవారం జిల్లా కలక్టరువారి కార్యాలయం, కాకినాడలో విజయవాడ 10వ బెటాలియన్ ఎన్‌డిఆర్‌ఎఫ్ ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి విపత్తులు, భూకంపాలు, వరదలు, తుఫానుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపద మిత్రా వాలంటీర్లు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు శాఖ మరియు కలక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపదమిత్ర వాలంటీర్లు, కాకినాడ జిల్లా మరియు వారి యొక్క ఫోన్ నంబర్లు తీసుకొనడం జరిగినది.

వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో నిరసన ర్యాలీ..

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు శైలజ ఆధ్వర్యంలో వైద్యులు ఆసుపత్రి సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. శనివారం ఉదయం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి బాలాజీ చౌక్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి బాలాజీ చౌక్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ శైలజ మాట్లాడుతూ కోల్‌కత్తాలో ఆర్.జి.కార్ ప్రభుత్వవైద్య కళాశాల ఆసుపత్రి లో ఆగస్టు 9వ తేదీ రాత్రి డ్యూటీ లో ఉన్న మహిళా వైద్యురాలి పై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి పాశవిక ముగా హత్య చేసిన కేసులో సత్వర న్యాయం డిమాండ్ చేస్తూన్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మైమున, సౌమ్య, రమేష్, హారిక,ఇతిహాస్, యూపీహెచ్ సి. వైద్యురాలు శ్రీలక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో బాల్య వివాహాలు నిర్మూలనకు కృషి

రంపచోడవరం, మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని బాల్య వివాహాలు నిర్మూలించే బాధ్యత అందరిపై ఉందని రంపచోడవరం సబ్ కలెక్టర్, బాల్య వివాహాల నిర్మూలన నోడల్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో డివిజన్ స్థాయి బాల్య వివాహనిర్మూలన కమిటీ సభ్యులు, డివిజనల్ అధికారులు, అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, వివిధ పాఠశాలలకు సంబంధించిన బాలికలతో బాల్యవివాహాల నిర్మూలనపై సబ్ కలెక్టర్, బాల్య వివాహాల నిర్మూలన నోడల్ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్, బాల్య వివాహాల నిర్మూలన నోడల్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మహిళ శిశు సంక్షేమశాఖ ద్వారా బాలికలకు 18 సంవత్సరాలు నిండకుండా ఎక్కడైనా పెండ్లి చేసిన ఎడల 2006 బాల్య వివాహాల చట్టం ద్వారా శిక్షింపబడతారని ఆయన అన్నారు. ఏజెన్సీలోని వివిధ గ్రామాలలోని కుల పెద్దలతో, గ్రామ పెద్దలతో బాల్య వివాహాల చట్టంపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి గ్రామంలోని బాల్య వివాహాల నివారణ కొరకు సచివాలయాల మహిళా పోలీసులు అవగాహన కల్పించి ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నప్పుడు ఆపి

వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన అన్నారు. 8,9,10,తరగతి విద్యార్థి దశ నుండి బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనపై పోలీస్‌శాఖ అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని అన్ని పాఠశాలలోబాల్యవివాహాల నిర్మూలనపై ఉపాధ్యాయులతో బాలికలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన అన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వెంటనే వివాహాలు ఆపి పైఅధికారులకు తెలియజేయాలని ఆయన అన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కొరకు అన్ని ప్రభుత్వ శాఖలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ బాల్య వివాహాలు నిర్మూలనపై ఏమైనా సమస్యలు ఉన్నాయెడల తన దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సంధ్యారాణి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.జె.రవికుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కుసుమ కుమారి, ప్రకాష్ కుమారి, రాఘవ, అమ్మాజీ, రామలక్ష్మి సచివాలయ మహిళపోలీసులు,వివిధ శాఖలకు సంబంధించిన బాలికలు తదితరులు పాల్గొన్నారు.

కలకత్తాలో మహిళా వైద్యురాలపై జరిగిన హత్యకు నిరసనగా భారీ ర్యాలీ

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండల కేంద్రంలోని శనివారం కలకత్తాలో జరిగిన మహిళా వైద్యురాలపై హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని 200 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఐటీడీఏ నుండి రాజీవ్ గాంధీ సెంటర్ వరకు వచ్చి మానవహారం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ కోటిరెడ్డి మాట్లాడుతూ మహిళలకు జరుగుతున్న హత్యలపై వెంటనే సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ ను తీసుకురావాలని ఆయన అన్నారు. దేశంలో మహిళకు రక్షణ కరువైందని అన్నారు. ఏజెన్సీలో మారుమూల ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తున్న మహిళల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. డాక్టర్ పుల్లయ్య మాట్లాడుతూ 24 గంటల వైద్య సేవలు అందిస్తున్న మహిళా వైద్యులపై జరుగుతున్న హత్యలు ఆయన ఖండించారు.
డాక్టర్ ఉదయ రెడ్డి మాట్లాడుతూ మహిళా వైద్యురాలుపై జరిగిన హత్యకు సంబంధించినవారిని వెంటనే శిక్షించి బాధితురాలు కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిని పైఅత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- వైద్యులు వైద్య సిబ్బంది నిరసన

కూనవరం,మేజర్‌న్యూస్ : కలకత్తాలో విధుల్లో ఉన్న వైద్య విద్యార్థిని పైఅత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాని కోరుతూ శనివారం నాడు కూనవరం మండలం కోతులగుట్ట సీ హెచ్ సీ వైద్యాధికారులు వైద్య సిబ్బంది ఓ పీ సేవలను నిలిపివేసి నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. అనంతరం ఆసుపత్రి నుండి ర్యాలీ చేసారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేశ్ బాబు మాట్లాడుతూ విధుల్లో ఉన్న ఓ మహిళా పీ జీ వైద్య విద్యార్థిని పై క్రూరంగా అత్యాచారం చేయడమే కాకుండా హత్య చేసి చంపడం దారుణమన్నారు. ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా ఉండాలంటే దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. వైద్యులకు వైద్య సిబ్బందికి రక్షణ కల్పించేలా ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావాలన్నారు. ఐఏంఏ ఆదేశాల మేరకు ఒక్కరోజు ఓపీ సేవలు నిలుపుదల చేడి బాదితురాలి కుటుంబానికి న్యాయం జరిగేందుకు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్టు డా.పి.శ్వేత, వైద్యులు డా. సీ. తేజ, డా. బి.వివేక్ నాయక్,హెడ్ నర్స్ బి.బొజ్జి, ఫార్మాఆఫీసర్, టి.జోగా రావు, ఎన్ ఆర్ సీ కౌన్సిలర్ కె.రమేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, వైద్య సిబ్బంది పి. దేవీ ప్రసన్న, టి.నగేష్, సుహాసిని, పావని, సాయమ్మ, రవితేజ, జ్యోతి, బాలు, తులసి, సుబ్బారావు, బాయమ్మ, అఖిల్, శ్రావణి, వాసు తదితరులు పాల్గొన్నారు.

భాజపా మండల కమిటీ సమావేశం

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : జడ్డంగి అన్నవరం గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి బంధం అనిల్ కుమార్ స్వగృహం ఏలేశ్వరం రూరల్ మండల కమిటీ అధ్యక్షులు కూరాకుల రాజా అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి. వెంకట్రావు నియోజకవర్గం కన్వీనర్ శింగిలిదేవి.సత్తిరాజు పాల్గొని మార్గదర్శకం చేసినారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి.వెంకట్రావు పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని కోరారు. పార్టీలో క్రమశిక్షణ నిబద్ధతతో కూడిన వారు ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు. నియోజకవర్గ కన్వీనర్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శింగిలిదేవి.సత్తిరాజు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు అందరికీ అందుబాటులోకి వచ్చేలాగా కార్యకర్తలు ప్రజల దృష్టికి తీసుకుని వెళ్లాలని సూచించారు. రైతులందరూ వారు వేసిన పంటలను రైతు భరోసా కేంద్రాలలో ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని రైతు సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించాలని అన్నారు. మండల అధ్యక్షుడు కూరాకుల. రాజా. మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేసిన వారందరికీ ధన్యవాదాలు. మండల కమిటీ సభ్యులు అందరూ కూడా సమావేశంలో విధిగా సమావేశాలలో తప్పక పాల్గొనాలని మండల కమిటీ సభ్యులందరికీ సూచించారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కోట. నూకరాజుజిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏనుగు ధర్మరాజు మండల ఉపాధ్యక్షులు పతివాడ వెంకటేశ్వరరావు జంగారెడ్డి వీరభద్రరావు మండల కార్యవర్గ సభ్యులు గండేపల్లి శీను ఏనుగు సుబ్రహ్మణ్య శ్రీనివాసరావు తోట. రామకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైద్యులకు రక్షణ కల్పించాలి

- కొత్తపేటలో వైద్యులు నిరసన
- దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

కొత్తపేట, మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజా ఆరోగ్యం కోసం పాటుపడే వైద్యులకు ప్రత్యేక రక్షణ చట్టం తెచ్చి రక్షణ కల్పించాలని కొత్తపేట, రావులపాలెం మండలాల ప్రభుత్వ మరియు ప్రైవేటు డాక్టర్లు డిమాండ్ చేశారు. కలకత్తాలో మహిళ వైద్యురాలపై అత్యాచారం చేసి,హత్య చేసిన సంఘటన పై 24 గంటల పాటు వైద్యసేవలను నిలిపివేసారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి కొత్తపేట పాత బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించి శనివారం నిరసన తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం అందజేశారు.అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి వెళ్లి ఆర్డిఓ ఆఫీస్ వద్ద నిరసన చేపట్టారు.తదుపరి ఆర్డీవో జి.వి.వి.సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ36 గంటల పాటు నిరంతరం సేవలందిస్తున్న ఒక వైద్యాధికారినిపై అత్యాచారం చేసి హత్య చేయటం చాలా దారుణమని దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని,దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇకపై దేశంలో ఎక్కడా కూడా మహిళా డాక్టర్ లపై ఇటువంటి సంఘటనలు జరగకుండా డాక్టర్లు కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డా.శేషు బాబు,కే.వీర్రెడ్డి, భాస్కర్ నాయుడు, దుర్గావతి, ఎం.గంగిరెడ్డి, భీమారెడ్డి, సుమలత, రమేష్ రెడ్డి, మెంటే ఉదయ్ భాస్కర్, అనూష, తరుణ, మధుకర్, గన్నవరపు దుర్గా ప్రసాద్, ఎం.వంశీ, మోహన్ హనుమాన్, దుర్గాకుమారి, శ్రీ దివ్య, ఎస్.నిహారికా, ఎ.శివ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభా పురస్కారం పొందిన పెరవలి డిసిసిబి మేనేజర్ శ్రీవిద్య

- అభినందించిన బ్యాంక్ సిబ్బంది కార్యదర్శులు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి సహకార కేంద్ర బ్యాంకులో బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేయుచున్న ఎం శ్రీవిద్య ఉత్తమ పనితీరును కనపర్చినందుకుగాను ఉత్తమ ప్రతిభా పురస్కారం అవార్డును అందుకున్నారు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్న సందర్భంగా ఆగస్టు 17వ తేదీ శనివారం బ్రాంచి సిబ్బంది మరియు పెరవలి మండలంలోని సహకార సంఘాల కార్యదర్శులు (సీఈఓ)లు అభినందనలు తెలియజేశారు.కానూరు సొసైటీ సీఈవో గంధం సత్యనారాయణ, తీపర్రు సొసైటీ సీఈఓ నల్ల రామకృష్ణ, కాకరపర్రు సొసైటీ సీఈవో కొమిశెట్టి సత్యసురేష్, కాపవరం సొసైటీ సీఈవో చోడపనీడి వీర్రాజు, కొత్తపల్లి సొసైటీ సీఈవో ఎస్ శివరాం, ముక్కామల సొసైటీ సీఈవో ఎస్ మాణిక్యాలరావు, ఖండవల్లి సొసైటీ సీఈవో పురాణపండ వెంకటరమణ, అన్నవరప్పాడు సొసైటీ సీఈవో పొప్పుపు కృష్ణమూర్తి, మల్లేశ్వరం సొసైటీ సీఈవో పీతాని మాధవరావు, పిట్టల వేమవరం సొసైటీ పర్సనిఇంచార్జ్ ఎన్ వి ఎస్ ఎస్ కామేశ్వరి, పెరవలి డిసిసిబి బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ దీప్తి మరియు సిబ్బంది ఖాతాదారులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజే శారు పెరవలి సహకార కేంద్ర బ్యాంకులో ఇంచుమించు మొత్తం మహిళా సిబ్బంది పని చేస్తున్నారని వారు మహిళా బ్రాంచ్ మేనేజర్ శ్రీ విద్య నేతృత్వంలోఖాతాదారులకుసేవలుఅందిస్తున్నారని అభినందించారు.

పొలంబడి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి..

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో నిర్వహించే పొలంబడి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి విజ్ఞప్తి చేశారు. ఆమె అధ్యక్షతన నాల్గవ వారం పొలంబడి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పొలంబడి కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతిమాట్లాడుతూ సమగ్ర పంట యాజమాన్యంలో భాగంగా సమగ్ర ఎరువుల యాజమాన్యం భాగస్వామ్య కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై చార్టుల రూపంలో రైతులకు వివరించారు. దీనిలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా మేనేజర్ బి.నాగేశ్వరరావు సహకారంతో అజోల్లా పెంపకమునకు కావాల్సిన కుండీ నిర్మాణము చేయించి దాని వినియోగం వలన లాభాలను గూర్చి వివరించి పొలంబడి ప్లాట్ లో అజోల్లాను వేయడం జరిగింది. తదుపరి భాగస్వామ్య కార్యాచరణ ప్రణాళిక నందు రైతులను క్షేత్ర స్థాయిలో భాగస్వామ్యులను చేసి ఒక ఎకరం పొలం లో ఒక చదరపు మీటరులో ఉన్న ఆకుల కత్తిరింపు 25%మరియు పిలకల తొలగింపు 10% చేయించడం జరిగింది. మరియొక చదరపు మీటరులో కంట్రోల్ ప్లాట్ నందు ఎటువంటి ఆకులు గాని,పిలకలు గాని తొలగించకుండా తర్వాత వారం వచ్చి చూస్తే తొలగించిన స్థలంలోనూ మరియు కంట్రోల్ ప్లాట్ లోని మొక్కలు సమాన ఎత్తు, సమాన పిలకలు కల్గి ఉండటం గూర్చి క్లుప్తంగా వివరించారు.దీని ద్వారా పురుగు పంటను ఆశించి ఆకులను పాడుచేసినప్పటికి వరిలో ఊడ్చిన 45 రోజుల వరకు పునరుత్పత్తి శక్తి కారణంగా మరలా ఎదుగుతుంది అని పురుగును చూసిన వెంటనే పురుగుమందులు విచక్షణా రహితంగా కొట్టవద్దని తెలిపారు. తద్వారా మిత్ర పురుగులను, నేల సారంను కాపాడుకుంటూ ఖర్చు తగ్గడంతో పాటు నాణ్యమైన ఆరోగ్యకరమైన పంటను పండించవచ్చని తెలిపారు.తదుపరి ద్రవ జీవామృతం తయారీ విధానం,వాడకం గూర్చి డెమో రూపంలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో వైద్యులు విధులు బహిష్కరించి నిరసన

కొవ్వూరు, మేజర్ న్యూస్ : కలకత్తాలో శిక్షణ వైద్యురాలిపై జరిగిన లైంగిక దాడి, హత్యను ఖండిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం కొవ్వూరు ఏరియా ఆసుపత్రిలో వైద్యులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే డ్యూటీలో ఉన్న డాక్టర్లకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టాన్ని తేవాలని వైద్యులు ఆసుపత్రి బయట నినాదాలు తెలుపుతూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. శనివారం ఉదయం 6 గంల నుండి ఆదివారం ఉదయం 6 గంటలవరకు అత్యవసర సేవలు మినహా వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రి నుంచి పట్టణంలోని విజయ్ విహార సెంటర్ వరకు ర్యాలీనిర్వహించారు.ఈకార్యక్రమంహాస్పటల్ సూపరిడెంట్– డాక్టర్ కె. సాయి కిరణ్, డాక్టర్.రజనీకుమారి,డాక్టర్ సత్య కుమారి, హెడ్‌నర్సు సి.హెచ్ .భాగ్యవతి, సీనియర్ అసిస్టెంట్,నిరాజ్ కుమార్, ఐసిటిసి ల్యాబ్ టెక్నీషియన్, దుర్గాప్రసాద్, కౌన్సిలర్ ఎస్. సత్య నారాయణ,గారపాటి రవికుమార్ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన డిఎస్పీ

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలం గొంచాల ఎంపీపీ పాఠశాలకు చెందిన రెండో తరగతి విద్యార్థి జీవన్ కుమార్ ఇటీవల స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో స్వాతంత్ర సమరయోధులు గురించి ఇంగ్లీష్ భాషలో అనర్గంగా స్పీచ్ ఇవ్వడంతో సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్‌గా మారగా శనివారం విద్యార్థిని ప్రధానోపాధ్యాన్ని విద్యార్థి తల్లిదండ్రులని పెద్దాపురం డి.ఎస్.పి లతా కుమారి అభినందించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లా డుతూ భవిష్యత్తులో ఉన్న స్థాయికి వెళ్లాలని చదువు చెప్పిన గురువులకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని పేర్కొని విద్యార్థి జీవన్ కుమార్కు పుస్తకాలు స్కెచ్ పెన్స్ కిడ్స్ బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట ఎంఈఓలువై శివరామకృష్ణయ్య, పి పుల్లయ్య, ప్రధానోపాధ్యాయుడు బి ఎస్ ఎన్ మూర్తి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కాకినాడ,మేజర్‌న్యూస్ : శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా మరియు కన్నులపండుగ్గా జరిగిందని సమాఖ్య అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణ మూర్తి తెలిపారు. సమాఖ్య మరియు లయన్స్ ఎలైట్ క్లబ్ సంయుక్తాధ్వర్యంలో గతంలో ఎన్నడూజరగని విధంగా భారీ సంఖ్యలో సభ్యులు పాల్గొనడం జరిగిందన్నారు. తోలుత రామారావు పేట లో వున్న ఇంద్రగంటి శ్రీనివాస్ కార్యాలయంలో జాతీయపతాకాన్ని ఎగురవేసి సభ్యుల గౌరవవందనాన్ని స్వీకరించిన అనంతరం పసుమర్తి ప్రసంగిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం కలుగలేదని రోజురోజూకూ బ్రాహ్మణుల స్థితిగతులు దారుణంగా వుందన్నారు. విద్యా,ఉపాది రంగాలలో చాలా అన్యాయానికి గురౌతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు.కార్యదర్శి ప్రోద్దుటూరు బాలాజీ విశ్వనాధ్ అందరికి స్వాగతం పలికి భారతమాత చిత్రపటం తోపాటు గాయత్రీదేవి ఫోటోలకు పూలమాలలు వేసి భక్త్యాంజలి ప్రకటించి పలువురు ప్రసంగించారు. లయన్స్ పాస్టు డిస్ట్రిక్ట్ గవర్నర్ సేవాభిలాషి ముంజులూరు విశ్వేశరరావు ఆధ్వర్యంలో మాజీ కార్పోరేటర్ సాలిగ్రామ లక్ష్మీప్రసన్న స్వీయపర్యవేక్షణలో ఇంద్రగంటి శ్రీనివాస్ తయారు చేయించిన 365 అడుగులు కల్గిన జాతీయ పతాకర్యాలీ ని టూటౌన్ సెంటర్ నుండి మెయిన్ రోడ్ మీదుగా దేవాలయం వీధి, బాలాజీ చెరువు, త్రిపురసుందరి గుడి, వివేకానంద పార్కు, నూకాలమ్మ గుడి మీదుగా రాజా ట్యాంకు వరకు భారీర్యాలి నిర్వహించారు. అనంతరం పార్కులోవున్న భారతమాత విగ్రహంతో పాటు అక్కడున్న స్వాతంత్రసమరయోధుల విగ్రహాలకు పుష్పమాలలు అలంకరించి జాతీయగీతాన్ని ఆలపించారు.

కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా దివి శ్రీనివాస్ ఆచార్యులు, గరిమెళ్ళ లక్ష్మినారాయణ శర్మ, తనికెళ్ళ వెంకటరామయ్య శర్మ, ముఖ్య సలహాదారులు నాగ మహాశయా, ఎల్లాప్రగడ పద్మనాభ స్వామి, ఉపాధ్యక్షులు కడియాల సత్యనారాయణ మూర్తి, కార్యదర్శి పొద్దుతురి బాలాజి విశ్వనాద్, ఉప కార్యదర్శి మర్ల జగన్నాధ్ శర్మ, కోశధికారి కప్పగంతు సాయిరాం శర్మ, లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షులు మైలవరపు సత్యనారాయణ (ఎంమ్మెస్సార్), కార్యదర్శి కె.వి.వరప్రసాద్, కోంపెళ్ళ వెంకట సుబ్బారావు, పాండురంగ విఠల్, కందాల రవి, ఇంద్రగంటి శ్రీనివాస్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి సత్కారం

సామర్లకోట, మేజర్‌న్యూస్ : సామర్లకోట మండలం పరిధిలో తను విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్వాతంత్ర దినోత్సవం రోజు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు పొందిన సామర్లకోట ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది చంద్రశేఖర్, ఆర్ ప్రభాకర్, వై అప్పారావును ఎంపీడీవో శ్రీ లలిత సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబులు శనివారం ఘనంగా కార్యాలయం లో సత్కరించారు.

ప్రోగ్రామింగ్ మరియు ఐటి నైపుణ్యాలపై కార్యశాల

అల్లవరం, మేజర్ న్యూస్ : స్థానిక బోనం వెంకట చలమయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ వారిచే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగం వారి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు వారం రోజులు ప్రోగ్రామింగ్ మరియు ఐటి నైపుణ్యాలపై కార్య శాల జరిగింది. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తూ, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి విఎస్ఏ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు పరిశ్రమ అవసరాలను గుర్తించి వాటిని అందిపుచ్చుకోవడంలో తోడ్పడుతాయని తెలియ జేశారు. నైపుణ్య అభివృద్ధి సంస్థకు చెందిన కొత్తూరు లోవ బాబు ఈ వారం రోజుల కార్యశాలకు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా విషయాలను వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ బోనం కనకయ్య, చైర్మన్ బోనం కృష్ణ సతీష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. ప్రవీణ్, డాక్టర్ ప్రొఫెసర్ మీరా షరీఫ్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ

అన్నవరం, మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామివారి సన్నిధిలో శనివారం కావడంతో ఘనంగా ప్రాకార సేవ నిర్వహించారు.

ముందుగా అర్చకులు సత్యదేవ, అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ, భక్తుల నామస్మరణతో, మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ అత్యంత వైభవంగా గావించారు. ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ దేవస్థానం ఇంచార్జ్ ఈవో రమేష్ బాబు, దామోర్ల కృష్ణారావు, పిఆర్ఓ విభాగం గణపతి మరియు దేవస్థానం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యదేవుని దర్శించుకున్న తుని నియోజకవర్గం యనమల దివ్య

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దర్శనార్థం తుని ఎమ్మెల్యే యనమల దివ్య కుటుంబ సమేతంగా విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు, అనంతరం శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనా నంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఇన్చార్జ్ ఈవో రమేష్ బాబు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దామోర్ల కృష్ణారావు, పిఆర్ఓ విభాగం గణపతి, గంటా విష్ణు ఉన్నారు.

చార్జీలు వసూలులో ఉన్న ఆసక్తి వసతుల కల్పనలో లేదు

- క్యాష్ డిపాజిట్ మిషన్, ఏటీఎంల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూపు
- పోరాటంలో మీ వెంటే ఉంటాం : వశిష్ట వినియోగదారుల సంఘం

పెరవలి, మేజర్ న్యూస్ : బ్యాంక్ అధికారులు తమ తమ బ్యాంకుల్లో ఖాతాదారుల నుండి ఖాతానిర్వహణ(అకౌంట్ మెయింటినెన్స్) ఖర్చులు, ఎకౌంట్లలో కనీసం మొత్తం లేదని(మినిమం వ్యాలెన్స్) పెనాల్టీలు, ఎస్ఎంఎస్ చార్జీలు అప్రైజర్ చార్జీలు, పోస్టల్ చార్జీలు.. ఇలా చెప్పుకుంటూ పోతే చార్జీల రూపేనా అనేక లక్షల రూపాయలు ఖాతాదారుల నుండి దండుకుంటున్నారని కానీ ఖాతాదారులకు కల్పించవలసిన కనీస వసతులు కల్పించడం లేదని పెరవలి మండలం వశిష్ట వినియోగదారుల సంఘం అధ్యక్షులు సలాది ఉదయభాస్కరరావు ఆరోపించారు. ఆగస్టు 17వ తేదీ శనివారం పెరవలి సెంటర్ వ్యాపారస్తులు పెరవలి మండలం వశిష్ట వినియోగదారుల సంఘం సభ్యులను కలిసి పెరవలి సెంటర్లో క్యాష్ డిపాజిట్ మిషన్లు లేవని ఏటీఎం లు లేవని ఖాతాదారులకు వినియోగదారులకు కల్పించాల్సిన కనీస వసతులు కల్పించడం లేదని దీనిపై అధికారులు ఎవరూ పట్టించుకోవటం లేదని మీరైనా తమ సమస్యలపై స్పందించి తమ సమస్యలు తీరే విధంగా కృషి చేయాలని పెరవలి మండల వశిష్ట వినియోగదారుల సంఘ సభ్యులను కోరారు. వారు చెప్పిన వివరాలు ప్రకారం గతంలో పెరవలి సెంటర్లో ఆంధ్ర బ్యాంకు ఉండేదని అప్పట్లో వారు వేసే ఖాతానిర్వాహన ఖర్చులు గాని ఇతరత్రా ఖర్చులు గాని

కొద్దిగా తక్కువగా ఉండేవని ఆంధ్ర బ్యాంకుగా ఉన్న సమయంలో పెరవలి సెంటర్లో ఏటీఎం కూడా ఉండేదని బ్యాంకుల విలీనంలో భాగంగా ఆంధ్రబ్యాంకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో విలీనమైన తర్వాత ఖాతాదారుల నుండి అధిక చార్జీలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఉన్న ఏటీఎం కూడా తీసేసారని ఆవేదన వ్యక్తం చేశారు. సేవింగ్స్ ఖాతా నిర్వహణ కోసం మూడు నెలలకు ఒక్కొక్క ఖాతాదారు నుండి 17 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారని అదే కరెంట్ ఎకౌంటు మెయింటినెన్స్‌కు ఇంకా ఎక్కువ వసూలు చేస్తున్నారని కరెంట్ అకౌంట్‌లో వ్యాపారస్తులు అమౌంట్ డిపాజిట్ చేసినప్పుడల్లా లక్షకు 12 రూపాయలు చొప్పున రుసుము వసూలు చేస్తున్నారని ఇన్ని లక్షల రూపాయలు ఖాతాదారుల నుండి వసూలు చేసిన బ్యాంకు అధికారులు తమకు కనీస వసతులు కల్పించడం లేదని వారు ఆరోపించారు. ప్రతి నెల ఆ నెలలో మొదటి వారంలో అసలు బ్యాంకులకు వెళ్లి అమౌంట్ కట్టడమే చాలా కష్టంగా మారిందని డ్వాక్రా సంఘాల మహిళలు నెలవారి రుణ ఖాతాల వారు అధిక సంఖ్యలో రావటంతో నిలబడడానికి కూడా నిలువనీడ ఉండుట లేదని అటువంటి సమయాల్లో క్యాష్ డిపాజిట్ మిషన్లు ఉంటే సిబ్బందికి శ్రమ తగ్గుతుంది ఖాతాదారులకు వెసులుబాటు కలుగుతుందని ఆ సదుపాయం కల్పించని పక్షంలో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలి లేదా అదనపు సమయం గానీ పనిచేయాలని వారు కోరారు. దీనిపై స్పందించిన పెరవలి మండలం వశిష్ట వినియోగదారుల సంఘం సభ్యులు ఈ విషయాన్ని పై అధికారులు దృష్టికి తీసుకు వెళ్తామని ఈ పోరాటంలో మేము కూడా పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెరవలి సెంటర్ వ్యాపారస్తులు నల్లకుల వెంకటేశ్వం రావు, నల్లాకుల హనుమంతరావు, గుడివాడ సోమేశ్వర ప్రసాద్, కోపెల్ల శ్రీను, నల్లాకుల వాసు బండారు సత్యం, దొరస్వామి, గుడివాడ బాలకృష్ణ, గుడివాడ వెంకయ్య, ఉమ్మిడి సుబ్బారాయుడు, మారిశెట్టి శ్రీనివాసరావు, గుడివాడ కిషోర్, అన్నవరం, కారుమూరి శేషు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ : ధవళేశ్వరం ఎర్రకొండ దగ్గర వున్న హైవే గవర్నమెంట్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అదేవిధంగా ఇండస్ట్రియల్ కాలనీలో కింగ్ జార్జ్ పబ్లిక్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలోఉపాధ్యాయులు,స్కూల్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పైపులైన్‌కు లీకులతో త్రాగునీరు వృధా

సామర్లకోట,మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించే పైపులైన్‌కు సామర్లకోట ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న విటికర్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద లీకులు ఏర్పడటంతో విలువైన త్రాగునీరు భారీగా వృదా అవుతోంది. సంభామూర్తి ఫిల్టర్ బెడ్ నుంచి పెద్దాపురం పట్టణానికి త్రాగునీరు వెళ్లే ప్రధాన పైపు లైన్ కావడంతో అధిక వత్తిడితో నీటి సరఫరా జరుగుతుంది. దానితో గత 2 రోజులుగా ఈ ప్రాంతంలో విలువైన త్రాగునీరు వృదాగా పోతున్నా మున్సిపల్ అధికారులు పట్టించు కోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పెద్దాపురం మున్సిపల్ అధికారులు తక్షణం స్పందించి పైప్ లైన్‌కు మరమ్మ తులు చేపట్టి త్రాగునీరు వృధాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే పైప్ లైన్ లోనికి మురుగు నీరు చేరి ప్రజారోగ్యానికి భంగం వాటిల్లే ప్రమాదం ఉందని వారంటున్నారు.

వైద్యులకు రక్షణ కల్పించాలి

- కొత్తపేటలో వైద్యులు నిరసన
- దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

కొత్తపేట,మేజర్‌న్యూస్ : నిరంతరం ప్రజా ఆరోగ్యం కోసం పాటుపడే వైద్యులకు ప్రత్యేక రక్షణ చట్టం తెచ్చి రక్షణ కల్పించాలని కొత్తపేట, రావులపాలెం మండలాల ప్రభుత్వ మరియు ప్రైవేటు డాక్టర్లు డిమాండ్ చేశారు. కలకత్తాలో మహిళ వైద్యురాలపై అత్యాచారం చేసి,హత్య చేసిన సంఘటనపై 24 గంటల పాటు వైద్యసేవలను నిలిపివేసారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి కొత్తపేట పాత బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించి శనివారం నిరసన తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం అందజేశారు.అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి వెళ్లి ఆర్డిఓ ఆఫీస్ వద్ద నిరసన చేపట్టారు.తదుపరి ఆర్డీవో జి.వి.వి.సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ36 గంటల పాటు నిరంతరం సేవలందిస్తున్న ఒక వైద్యాధికారినిపై అత్యాచారం చేసి హత్య చేయటం చాలా దారుణమనిదీన్నిమేము తీవ్రంగా ఖండిస్తున్నా మని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇకపై దేశంలో ఎక్కడా కూడా మహిళా డాక్టర్‌లపై ఇటువంటి సంఘట నలు జరగ కుండా డాక్టర్లు కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డా.శేషు బాబు, కే.వీర్రెడ్డి, భాస్కర్ నాయుడు,దుర్గావతి, ఎం.గంగిరెడ్డి, భీమారెడ్డి, సుమలత,రమేష్ రెడ్డి,మెంటే ఉదయ్ భాస్కర్,అనూష, తరుణ, మధుకర్,గన్నవరపు దుర్గా ప్రసాద్,ఎం.వంశీ,మోహన్ హనుమాన్, దుర్గాకుమారి,శ్రీ దివ్య,ఎస్.నిహారికా, ఎ.శివ,తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలుపై అత్యాచారం హత్య హేయమైన చర్య

- ఆత్రేయపురంలో వైద్య సిబ్బంది నిరసన ర్యాలీ

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కలకత్తా గవర్నమెంట్ మెడికల్ కాలేజ్‌లో జూనియర్ మహిళా డాక్టర్‌పై జరిగిన అత్యాచారం హత్య ఘటనను నిరసిస్తూ శనివారం ఆత్రేయపురంలో వైద్య సిబ్బంది నిరసన ర్యాలి చేశారు. ర్యాలీ ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రల ఆరోగ్య సిబ్బంది హాస్పటల్ నుండి బస్టాండ్ మీదుగా రావి చెట్టు సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించి, అక్కడ మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ 36 గంటలపాటు నిరంతరం సేవలందిస్తున్న ఒక వైద్యాధికారిణిపై అత్యాచారం చేసి హత్య చేయటం చాలా దారుణమని దీనిని చాలా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇకపై దేశంలో ఎక్కడా కూడా మహిళా డాక్టర్లపై ఇటువంటి సంఘటనలు జరగకుండా డాక్టర్ల కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేసారు. నిరసన కార్యక్రమంలో వైద్యాధికారులు పి.సౌమ్య దుర్గ భవాని, ఆయుర్వేద వైద్యాధికారిని విజయకుమారి సూపర్వైజర్లు సూర్యనారాయణ, ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పూర్తిస్థాయి బ్యాంకుగా "సిటిజన్" - ఎండి సుబ్బయ్య

కాకినాడ,మేజర్‌న్యూస్ : ది సిటిజన్ కో-ఆపరేటివ్ సోసైటి లిమిటెడ్ కాకినాడ బ్రాంచి ప్రారంభించి 20 వసంతాలు పూర్తయిన సంధర్భంగా శనివారం సాయంత్రం స్థానిక సూర్యకళామందిరంలో సభ్యుల సమావేశం జరిగింది. తొలుత సోసైటి చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్.రాజు, సోసైటీ మేనేజింగ్ డైరక్టర్ కె.వి.సుబ్బయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరి ఎండి సుబ్బయ్య మాట్లాడుతూ కాకినాడ బ్రాంచి ప్రారంభించి రెండు దశాబ్దాలు కావస్తోందని, ఖాతాదారులకు మంచి సేవలను అందించి ఆదరణ పొందిందన్నారు. సోసైటి డైరక్టర్ జె.సత్య నారాయణ స్వీయపర్యవేక్షణలో గణనీయమైన అభివృద్ధి చెందిందన్నారు. కాకినాడ బ్రాంచి 160 కోట్లు వ్యాపారంలో దిగ్విజయంగా నడుస్తోం దన్నారు. సభ్యులు మరియు ఖాతాదారుల సహాయసహకారాలతో త్వరలో ఈ బ్రాంచిని పూర్తిస్థాయిలో బ్యాంకు గా మారుతుందని సుబ్బయ్య ప్రకటించారు. సోసైటీ చైర్మన్ రాజు మాట్లాడుతూ సోసైటీ 27 సంవత్సరాలు పూర్తిచేసుకుందని 42 శాఖలతో 6 రాష్ట్రాలలో విస్తరించబడిందని, 4200 కోట్ల వ్యాపారంతో అభివృద్ధిమార్గంలో నడుస్తోందన్నారు. దేశంలో అతిపెద్ద మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సోసైటిగా నిలిచిందన్నారు. సోసైటీ డైరక్టర్ కాకినాడ బ్రాంచి పర్యవేక్షకులు జె.సత్యనారాయణ (జెఎస్ఎన్) మాట్లాడుతూ రెండు దశాబ్దాల కాలంలో కాకినాడ బ్రాంచి గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. 42 శాఖలలో సుమారు 90వేలకు పైగా సభ్యులు వున్నారని కాకినాడ బ్రాంచి లో అయిదువేల మంది సభ్యులున్నారి చెప్పారు. ఖాతాదారులు ఇస్తున్న ప్రోత్సాహం వల్ల త్వరలో పూర్తిస్థాయి బ్యాంకుగా అభివృద్ధి చెందితే మరింత ఆర్థికసేవలను అందించేందుకు అవకాస ముంటుదన్నారు. జాతీయ బ్యాంకులకు చెందిన విశ్రాంత అధికారులు, ప్రముఖవ్యాపారస్తులు, విద్యావేత్తలు, వైద్యులు ఇలా అనేకమంది సభ్యులుగా కొనసాగుతున్నారని చెప్పారు. ఈ సమావేశంలో బ్యాంకు మేనేజర్ కె.లోవరాజుతోపాటు సిబ్బంది, సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ వరలక్ష్మీదేవి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమైన భజన కార్యక్రమం

- శ్రీ కటకం శ్రీరామమూర్తికి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘన సన్మానం
- పాల్గొన్న నిర్వాహకులు

పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో శ్రీవరలక్ష్మీదేవి వ్రత మహోత్సవాలు 25వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ కటకం అన్నబ్బాయి గారి రైస్‌మిల్ వద్ద ప్రముఖ పారిశ్రామికవేత్త కటకం శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 23 వరకు పరిషత్ భజన పరిషత్ పోటీలు నిర్వహణలో భాగంగా శుక్రవారం నిర్వాహకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. దీనిని పురస్కరించుకుని ప్రముఖ పారిశ్రామికవేత్త కటకం శ్రీరామమూర్తిని ఉత్సవ కమిటి, శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో అత్యంత ఘనం సన్మానించారు. ఈ సందర్భంగా శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు, శివాలయం పురోహితులు కొండబాబు, ఉత్సవ కమిటి సభ్యులు బండారు మంగబాబు, సారిపల్లి రాజా, ఎలిశెట్టి కామరాజు, గోపు సూరిబాబు, దుర్గాడ రామారావు, ఎం.యేసుబాబు, కృష్ణ, మునసీబు, త్రిమూర్తులు,అబ్బాయిల చేతుల మీదుగా శ్రీరామమూర్తిని సన్మానించడం జరిగింది. శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించడం లో శ్రీరామమూర్తి ఎప్పుడు ముందుంటారని, ఎంతో దాతృత్వం గల వ్యక్తి అని, నిగర్వి అని కొనియాడారు. దీనిలో భాగంగా శ్రీ రాధాకృష్ణ మహిళా భజన సమాజం సభ్యుల గురువు ఎం.యేసుబాబును మహిళా భజన సమాజం సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు భజన సమాజం సభ్యులు, ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- జనాభా తగ్గటుగా సిబ్బందిని పెంచాలి
- 3న విశాఖలో జరిగే ఏఐటీయుసి బారీ ప్రదర్శనకు తరలిరండి
- కాకినాడ జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సచివాలయాలకు కార్మికుల అక్రమ బదలాయింపునువైసీపీ ప్రభుత్వం చేసిందని కూటమి ప్రభుత్వం రద్దుచేసి గతంలో వలె డివిజన్ కార్యాలయాల ఎదుట మస్తర్వేయాలని మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఉమ్మడి జిల్లా ఏఐటీయుసి ఉపాధ్యక్షులు, కాకినాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారము సాయంత్రం స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘము హాల్‌లో మున్సిపల్ రెగ్యులర్ వర్కర్స్ మరియు అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సర్వ సభ్యసమావేశము కశింకోట కిషోర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గున్న మధు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు నూతన వేతనాల సిఫారస్ కమిటీ మేరకు జీతాలు పెంపుదల చేయాలని అలాగే చాలీచాలని వేతనాలతో కొట్టుమిట్టాడుతున్న ఈ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని వారు కోరారు. 2011 జనగణన మేరకే నేటికీ కార్మికులు పనిచేస్తున్నారని పట్టణాలు నగరాలు విస్తరించి జనాభా పెరిగి వ్యర్థాలు అధికమయ్యాయని పని భారం కార్మికులపై తీవ్రంగా ఉందని ముఖ్యంగా సామర్లకోట విస్తరించందని కనుక కార్మికుల సంఖ్యను పెంచాలని పరికరాలను పెంచాలని వారు కోరారు. అప్కస్ రద్దు చేసి నేరుగా మున్సిపాలిటీలే కార్మికులకు వేతనాలు చెల్లించాలని మధు తెలిపారు. ఔట్సోర్సింగ్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను అమలు చేయాలని అలాగే మార్చి 16 నుంచి నిలిచిపోయిన కార్మికుల నమోదు ప్రక్రియను పునరుద్ధరించాలని, జిపిఎఫ్ ఖాతాలు తెరవాలని మధు కోరారు సెప్టెంబర్ 1 2 3 న విశాఖ లో జరిగుతున్న ఏఐటీయుసి జాతీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలని మధు కోరారు . ఆప్కోస్ ను రద్దు చేసి వారి వేతనాలను మున్సిపల్ నే నేరుగా జీతాలు ఇవ్వాలని మధు డిమాండ్ చేశారు ఇంకా ఈ సమావేశములో ఎఐటియుసి నాయకులు పెదిరెడ్ల సత్యనారాయణ, లక్ష్మి, దళయ్య, పెద్ద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లి వెంకన్న సన్నిధి భక్తజన పెన్నిధి

- భక్త జనంతో పులకించిన ఆలయం

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం శనివారం భక్తులతో పులకించింది. శ్రీవారు దివ్యమనోహరంగా భక్తులకు దర్శనమిచ్చారు. రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. వేకువజామున 3 గంటలకు ప్రారంభమైన రద్దీ రాత్రి వరకు కొనసాగింది. ప్రత్యేక దర్శనాలు, టిక్కెట్లు, లడ్డు అమ్మకాలు తదితర వాటి ద్వారా రూ.34 లక్షలు సమకూరింది. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడిపారు.

స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం తదితర పూజా కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నిందితుడిని శిక్షించాల్సిందే

అల్లవరం, మేజర్ న్యూస్ : కలకత్తాలోని ఆర్.జి. కేర్ మెడికల్ కాలేజీలో జరిగిన డాక్టర్ రేప్ మరియు మర్డర్ ను, ఉత్తరాఖండ్‌లో జరిగిన నర్సు రేప్ మరియు మర్డర్‌ను వ్యతిరేకిస్తూ డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం సామాజిక ఆరోగ్య కేంద్రం, గొడిలంక మరియు బెండమూర్లంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న డాక్టర్స్, సిబ్బంది బాధిత డాక్టరుకు న్యాయం చేయాలని స్లోగన్స్ ఇస్తు ర్యాలీ నిర్వహించి. ఎమ్మార్వో ఆఫీస్ నందు మరియు పోలీస్ స్టేషను నందు వినతి పత్రం ఇవ్వటం జరిగినదని తెలిపారు. ఈ ర్యాలీలో డా.సరోజ,డా.బాలసుబ్రహ్మణ్యం, డా.సుమ, డాపృథ్వి రాజ్, డా.రాకేష్,డా.శాంతి ప్రియ, డా.అమృత మరియు మండల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలసిన డా.అంబేద్కర్ సంఘ ప్రతినిధులు

కాకినాడ,మేజర్‌న్యూస్ ప్రతినిధి : కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీని శనివారం కరప మండల అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు కరప గ్రామంలో నిర్మించబడుతున్న డా. బి.ఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ హాలును త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యేని కోరారు.దీనిపై ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు నిధులు మంజూరు చేసి కమ్యూనిటీ హాలు సకాలంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. భవనం పూర్తిస్థాయిలో నిర్మాణానికి ఎమ్మెల్యే, ఎంపీ నిధులతోపాటు ఇతర నిధులు కూడా తీసుకొచ్చి పూర్తిస్థాయిలో అంబేద్కర్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే నానాజీ హామీ ఇవ్వడంతో వారు కృతజ్ఞతలు తెలియజేసారు. ఎమ్మెల్యేని కలసిన వారిలో సంఘం ప్రతినిధులు చిన్నం వెంకటేశ్వరరావు,సవిలేరాజేష్, సాదే వీరరాఘవులు, పులపకుర శుభామహేశ్వరరావు, మాతా అప్పా రావు, సాదే లోహిదాస్, ఇంత సురేష్, మెల్లం రాంబాబు, దాలిపర్తి శ్రీనివాస్,పోట్లకాయల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా

ఆకుల నాగేంద్ర వరప్రసాద్ ఎన్నిక

చింతూరు,మేజర్ న్యూస్ : చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక శనివారం నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యా కమిటీ చైర్మన్‌గా ఆకుల నాగేంద్ర వరప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వైస్ చైర్మన్‌గా వీరబోయిన సత్య కుమారిని ఎన్నుకోవడం జరిగింది.

ఈసందర్భంగా చైర్మన్ నాగేంద్ర వరప్రసాద్‌మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. జిల్లా పరిషత్ విద్య కమిటీ చైర్మన్‌గా తనను ఎన్నుకున్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదం డ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం ఎంపిడిఓగా నాతి బుజ్జి

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్: ఆత్రేయపురం ఎంపీడీవోగా నాతి బుజ్జి శనివారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల నేపద్యం లో పశ్చిమ గోదావరి జిల్లా చాగల్లు ఎంపిడిఓగా బదిలీపై వెళ్లారు. తిరిగి ఎన్నికల అనంతరం పూర్వపు స్థానాల్లోబాధ్యతలు చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిడిఓగా తిరిగి విధులలో జాయిన్ అయ్యారు.

పెద్దాపురం పోలీసుల ఆధ్వర్యంలో రోడ్ల గుంతలు పూడ్చివేత

పెద్దాపురం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా, పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో పెద్దాపురం ఎడిబి రహదారి ఇరువైపుల ఉన్న మట్టి గుట్టలను, సిఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చివేసే కార్యక్రమాలను శనివారం చేపట్టారు. అతి ప్రధాన రహదారి అయిన ఎడిబి రోడ్డు దుర్భరంగా మారడంతో అనేక చోట్ల ప్రతీరోజు గుంతలు ఏర్పడి ప్రతినిత్యం ప్రమాదాలు జరుగుతుండడంతో పెద్దాపురం డిఎస్పి కె.లతాకుమారి సూచనల మేరకు సిఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులు, ప్రయాణీకులు, పెద్దాపురం పోలీసులు చేస్తున్న సేవలకు హర్షం వ్యక్తం చేసారు.

శృంగార వల్లభ స్వామి దర్శనానికి పొటెత్తిన భక్తులు

పెద్దాపురం, మేజర్న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,65,620/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.64,874/-లు, కేశఖండన ద్వారా రూ.9,560/-, తులాభారం ద్వారా రూ.550/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.18,510/- కానుక ద్వారా రూ.9000/- మొత్తం రూ.2,68,114/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డిజిటల్ అసిస్టెంట్లకు డీడీవో హోదా దక్కేనా?

- మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు సమర్పణ

పెరవలి, మేజర్ న్యూస్ : నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పటినుండి రాష్ట్రంలో గ్రామ పంచాయతీ మరియు సచివాలయ వ్యవస్థలను వేరు చేయాలని భావిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లకు (పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-6) డీడీవో (డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్) హోదా ఇవ్వాలని ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ ప్రతిపాదనకు ప్రధాన కారణం పంచాయతీ రాజ్ శాఖకు చెందిన ఉద్యోగులకే ఈ బాధ్యతలు అప్పగించాలన్న ప్రభుత్వ ఆకాంక్ష.డిజిటల్ అసిస్టెంట్లు ఇప్పటికే బిల్లుల తయారీ గురించి అవగాహన కలిగి ఉండటంతో పాటు, వారు సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి హాజరు కానప్పుడు కార్యదర్శి బాధ్యతలు నిర్వహిస్తూ,పరిపాలనా నైపుణ్యాలుప్రదర్శించారు. వీరిలో చాలా మంది బీటెక్ ఎంటెక్ పీహెచ్డీలు వంటి ఉన్నత విద్యా అర్హతలతో పాటు, సాంకేతిక నైపుణ్యాలు కలిగినవారుకావడంతో, పంచాయతీ రాజ్ శాఖలో ఉన్నత స్థానాలకు వీరే సరైనవారిగా ప్రభుత్వం భావిస్తోంది. అయితే, ఈ ప్రతిపాదనపై డిజిటల్ అసిస్టెంట్లు ప్రభుత్వం దగ్గర మరో దిశగా విజ్ఞప్తులుచేసుకున్నారు. వారు తమ శాఖను పంచాయతీ రాజ్ శాఖ నుంచి పాఠశాల విద్యా శాఖకు మార్చి, జూనియర్ అసిస్టెంట్ లేదా కంప్యూటర్ ఫ్యాకల్టీగా నియమించాలని కోరుతున్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు కూడా బోధనేతర పనులు ఇవ్వొద్దని ప్రభుత్వాన్ని కోరుతుండటంతో, ఈ మార్పు వారికి కూడా అనుకూలంగాఉంటుంది. అంతేకాకుండా, రాష్ట్రంలోని 35 శాఖల్లో జూనియర్ అసిస్టెంట్ వంటి ఇతర సాంకేతిక నైపుణ్యాల అవసరమున్న చోట్ల నియమించాలని కోరుతున్నారు. ఇప్పటికే 100 మందికి పైగా ఎమ్మెల్యేల దగ్గర తమ ప్రతిపాదనలు అందజేసి, ఈ అంశంపై ప్రభుత్వ నిర్ణయం కోసం వేచిచూస్తున్నారు.

ప్రభుత్వం మీ సేవా సెంటర్లను బలోపేతం చేయాలని యోచిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించే అవకాశం ఉందని వర్గాలు భావిస్తున్నాయి. దీని వలన, సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లకు అవసరం తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. డిజిటల్ అసిస్టెంట్లు మాత్రం ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నారు. వారికి డీడీవో హోదా ఇవ్వటం లేదా శాఖ మార్పు చేయటం ఎలాంటి నిర్ణయం అయినా,వారుఅందుకు అంగీకరిం చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ అంశంపై ఏ నిర్ణయం తీసుకుంటుందో, రాష్ట్రంలో డిజిటల్ అసిస్టెంట్ల భవిష్యత్తు ఏ దిశగా పోతుందో వేచి చూడాలి.

పత్రికారంగ ఉద్యమంలో ఏపీయూడబ్ల్యూజే కీలకం

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : జాతీయ పత్రిక రంగ ఉద్యమంలో ఏపీయూడబ్ల్యూజే కీలకపాత్ర పోషిస్తుందని ఏలూరు జిల్లా యూనియన్ కమిటీ సభ్యులు వనాబత్తిన విజయకుమార్ అన్నారు. ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముదినేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు చిలకలపల్లి నాగరాజు జెండా స్తూపం పై జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ 1957లో 36 మంది సభ్యులతో ప్రారంభమై రాష్ట్ర విభజన జరిగిన సమయానికి 16400 మందికి పైగా ఐజేయు అనుబంధ రాష్ట్ర సంఘాల్లో అతి పెద్ద యూనియన్గా గుర్తింపు పొందిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు సాగిస్తున్న యూనియన్ ఇంకను విజయ పదంలో నడిపించాలని కోరారు. జెండా ఆవిష్కరణ అనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో గుంటూరు చంద్రశేఖర్,పరిసే నందీశ్వరరావు , బివి నరసింహరావు ,నల్లపు శివ, బొర్రా శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ ద్వారా ఉపకార వేతనాలు పంపిణీ

పాలకొల్లు,మేజర్ న్యూస్: పట్టణ పరిధిలో గల ఏ వి ఎస్ ఎం మున్సిపల్ హై స్కూల్కు రాయపూడి భవానీ ప్రసాద్ ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్ ప్రోత్సాహంతో గత సంవత్సరం ప్రతిభ కనబరిచిన 5 గురు ఎస్సీ, ఎస్ టి విద్యార్థులనుకు స్కాలర్షిప్ ఎనిమిదో తరగతి తొమ్మిదో తరగతి పదో తరగతి విద్యార్థులకు 5వేల రూపాయలు చొప్పున 5,6,7 తరగతి విద్యార్థులకు 3వేలు చొప్పున ఉపకార వేతనాలు పంపిణీ జరిగింది.ఈ సందర్భంగా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వంశీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులను గుర్తించి కెనరా బ్యాంకు ద్వారా,ఉపకార వేతనాలు అందిస్తామని. గతంలో హై స్కూల్ కి స్పోర్ట్స్ కిట్స్ కూడా పంపిణీ చేసామని. ఈ స్కాలర్షిప్ ను వినియోగించుకుని తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు. చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సురేష్,రాయపూడి భవాని ప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సురేష్ బాబు,ఉపాధ్యాయులు రాంజీ అంబేద్కర్, దాసరి రాజ్ కుమార్. గోపికృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నిమ్మల కుమారుడు దరహాస్ జన్మదినం సందర్భంగా భోజనాలు

పాలకొల్లు, మేజరన్యూస్: రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమారుడు సాయి దరహాస్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యుల మధ్య కేక్కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులు,పేదలకు, అన్న క్యాంటీన్ వద్ద పేదలకు భోజనాలు ఏర్పాటు చేశారు.స్వీటు, పలావ్,కోడిగుడ్డు, కాయగూరలు,సాంబారు,పెరుగుఇలా అన్ని రకాలతో వడ్డించారు. టిడిపి శ్రేణులు కేక్ కోసి అందరికి పంచారు.

కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి

కాకినాడ,మేజర్ న్యూస్ ప్రతినిధి: మండల కేంద్రం కరప జెడ్పి హై స్కూల్లో హెడ్ మాస్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన పాఠశాల నుంచి త్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయిన విద్యార్థులు బి. చరిష్మా సాయి మహాలక్ష్మి, ఎం.ఎస్.డి చంద్రలేఖ, ఎస్. ప్రభంజన శ్రీ, సి.హెచ్ శివ సత్యనారాయణ, బి.అయ్యప్పస్వామి, పి.సంతోషిను శనివారం సత్కరించారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతిహెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఈ సత్కార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగాజిల్లా గవర్నర్ అలైవనుంశ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఏ పని చేసినా దానిని ఇష్టపడి కష్టపడి చేసినప్పుడే పూర్తి ఫలితం ఉంటుందన్నారు. విద్యార్థులు చదువును కష్టంగాభావించకుండాఇష్టపడి చదివినప్పుడే చదువుతోపాటు విజ్ఞానం కూడా వస్తుందన్నారు.బట్టీ పట్టకుండా ఉపాధ్యాయులు పాఠాలను బోధించేటప్పుడు శ్రద్ధగా విని ప్రతి విషయాన్ని అవగాహన చేసుకున్నప్పుడే విద్య విజ్ఞానంలో రాణించకలుగుతారన్నారు. అన్ని భాషల్లో ఉత్తమమైన తెలుగు భాష మాతృభాషగా ఉండడం మనకు గర్వకారణం అని డాచప్పిడి పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తెలుగు భాషను క్షుణ్ణంగా నేర్చుకొని మిగిలిన భాషల మీద దృష్టి పెట్టాలని సూచించారు. త్రిబుల్ ఐటీ కి అర్హత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం త్రిబుల్ ఐటీ కి అర్హత సాధించిన విద్యార్థులను ముఖ్య అతిథి,అతిథుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందచేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు రమేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన జేసి రాహుల్ కుమార్

నరసాపురం,మేజర్న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన టి.రాహుల్ కుమార్ రెడ్డి నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం శనివారం సందర్శించారు. మీటింగ్ హాలు, వీడియో కాన్ఫరెన్స్ హాలు,కార్యాలయం సిబ్బంది పనిచేసే విభాగాలను ఆయన పరిశీలించి, పిజిఆర్ఎస్ ఫిర్యాదులను ఎప్పట కప్పుడు పరిష్కరించాలని,బియాండ్ ఎస్.ఎల్.ఎలో ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదని సిబ్బందిని ఆదేశించారు. ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబారిష్, కార్యాలయం ఏవో సి.హెచ్ పెద్దిరాజు, తాహసిల్దార్ టీ.రాజేశ్వరి,సిబ్బంది ఉన్నారు.

ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు ఇవ్వటమే మా ప్రభుత్వ లక్ష్యం : మంత్రి దుర్గేష్

- వాటర్ ప్లాంట్‌ను కలిసి ప్రారంభించిన మంత్రి దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే శేషారావు

పెరవలి, మేజర్ న్యూస్ : ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఇది ప్రజల ప్రభుత్వం అని నిరంతరం ప్రజల శ్రేయస్సుకోసం ఆలోచిస్తూ పని చేస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆగస్టు 17వ తేదీ శనివారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల శివారు ముత్యాలవారిపాలెం గ్రామంలో శ్రీనివాస ఇంజనీరింగ్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలోముత్యాలవారిపాలెం గ్రామస్తులు శానం సత్యనారాయణ శ్రీమతి విజయలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను మంత్రి దుర్గేష్ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు లు కలసి ప్రారంభించి గ్రామ ప్రజలకు అంకితంచేశారు.అంతకుముందు మంత్రి దుర్గేష్ ముత్యాలవారిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న భూసమేత వరనాదస్వామి వారి ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి దర్శనాన్ని చేయించారు. తదుపరి వాటర్ ప్లాంట్ దాతలను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస ఇంజనీరింగ్ వర్క్స్ ప్రతినిధులు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు తమకు నచ్చాయని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన వలే మేము కూడా ప్రజలకి ఎంతో కొంత సేవ చేయాలని ఉద్దేశంతో గ్రామ ప్రజల త్రాగునీటిఅవసరాలు తీర్చడానికి ఈ వాటర్ ప్లాంట్ నిర్మించినట్లు జనసైనికుల హర్షాతిరేకాల మధ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు తెదేపా ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు తో పాటు ఆర్వో వాటర్ ప్లాంట్ దాతలు శానం సత్యనారాయణ కుటుంబ సభ్యులు పెరవలి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్ వైస్ ఎంపీపీ వెంద్ర శ్రీనివాస్ ముక్కామల సర్పంచ్ కేతా త్రిమూర్తులు ఎంపీటీసీ గండేపల్లి రామకృష్ణ డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతి రాజు రవివర్మ మండల తెదేపా పార్టీ అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్, ఎలక్ట్రికల్ ఏఈ ఎం డేవిడ్ నిచ్చల్, ఈవోఆర్ డి సిహెచ్ వెంకటరమణ ముక్కామల పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, ఇతర సిబ్బంది తెలుగుదేశం జనసేన పార్టీల మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైద్యుల నిరసన, ర్యాలీ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కోల్‌కతలోని ట్రైనీ డాక్టర్‌పై జరిగిన అత్యాచార ఘటనకు నిరసనగా పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శనివారం ఉదయం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరుతూ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో డా.పి.సతీష్ చంద్రరెడ్డి, డా.బి.విజయ్ శేఖర్, డా.సూర్యకుమారి, డా.స్వప్న, డా.వరలక్ష్మి, డా.జగదాంబ, డా.ఎ.శ్రీనివాస్, డా.రవీనా లిల్లి, ఫార్మసిస్ట్ కమలకుమారి, స్టాఫ్ నర్స్‌లు రమాదేవి,రమణమ్మ, పద్మజ్యోతి, అనూష, నిర్మలా, పి.పి.యూనిట్ స్టాఫ్ నర్స్‌లు జయభవాని, నీలిమా, వల్లి, ఐసిటిసి కౌన్సిలర్ డి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం మండలంలోని పులిమేరు, కాండ్రకోట పిహెచ్‌సి వైద్యులు డా.ఉషా ప్రియదర్శిని, డా.చంద్రకిరణ్‌బాబు, డా.శ్రావణిల ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వదరకు ర్యాలీ నిర్వహించి, ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్టాఫ్‌నర్స్‌లు, వైద్య సిబ్బంది,ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

కలకత్తా వైద్యురాలి ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి

- వైద్యులపై దాడులను అరికట్టాలి
- వైద్యులకు రక్షణ కల్పించాలి
- పిఠాపురం డాక్టర్స్ అసోసియేషన్ సెక్రెటరీ పి.ఎన్ రాజు

పిఠాపురం,మేజర్న్యూస్ : కలకత్తాలో పీజీ వైద్రాలపై జరిగిన అమానుష అత్యాచార ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని, వైద్యులపై జరుగుతున్న దాడులు అరికట్టి వారికి రక్షణ కల్పించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిఠాపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారం కోవొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రత లేనిదే విధులు లేవంటూ నినదించారు.ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ అసోసియేషన్ పిలుపులో భాగంగా ప్రైవేటు ఆసుపత్రిలో అత్యవసర సేవలు మినహా ఓపి సేవలో నిలిపివేశామన్నారు.కోల్కత్తాలో జూనియర్ డాక్టర్ మీద జరిగిన హత్యాచార సంఘటన దారుణం అన్నారు.పని ప్రదేశాల్లో ప్రతిఒక్క మహిళలకు రక్షణ ఖచ్చితంగాఉండేలాచర్యలు తీసుకోవాలన్నారు. ఎంతో బంగారు భవిష్యత్తు ఉండి ఎంతోమంది రోగులకు సేవ చేయాలని చూసినా వ్యక్తికి ఇటువంటి సంఘటన జరగడం బాధాకరమని ఇటువంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా వైద్యులకు రక్షణగా నూతన చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఘటనకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఇటువంటి సంఘటనలు పునావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ పిఠాపురం బ్రాంచ్ కార్యదర్శి డాక్టర్ పిఎన్ రాజు,పలు ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు దీప్తి,ఎస్ మంజుల,మొగలి కాశీ విశ్వనాధం,మహెూన్నత్,సిద్దార్థ్,జోగా బాలాజీ,బి వెంకటేష్,కృష్ణ తేజ,అనుషా,వినయ్,సుగుణ,సరోజ,పద్మ శ్రీ,రాదేష్,జనసేన పార్టీ కో ఆర్డినేటర్ చల్లా లక్ష్మీ,కమల,సీహెచ్ వెంకట రమణ,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి కలిగి ఉండాలి

భీమడోలు,మేజర్న్యూస్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి కలిగి ఉండాలని భీమడోలు ఎంపిడిఓ. సి.హెచ్.పద్మావతి దేవి అన్నారు. మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత కె.ప్రేమకుమార్ ఆధ్వర్యంలో భీమడోలు శ్రీ మాధురి జూనియర్ కళాశాల వేదికగా స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఆటల పోటీలు ,సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రముఖుల చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమడోలు ఎంపిడిఓ పాల్గొనగా,అతిథిగా మండల విద్యాధికారి-2 భాస్కర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎంపిడిఓ మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం వల్ల వారిలో పోటీ తత్వం పెరుగుతుందన్నారు. ఆత్మవిశ్వాసం, తమపై తమకు నమ్మకం ఏర్పడతాయని వివరించారు.ఇవన్నీ విద్యార్థులు చదువుకునే సమయంలో వారుఉన్నతస్థానాలకు ఎదిగేందుకు పరోక్షంగా సహకరిస్తాయని వివరించారు. మరొక అతిథి మండల విద్యాధికారి మాట్లాడుతూ,విద్యార్థులు క్రీడల్లో పాల్గొని గుర్తింపు పొందడం ద్వారా చదువుతోపాటు, ఉపాధినిసాధించడంలో రాయితీలను సాధించవచ్చునని వివరించారు. కళాశాల విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యలో వస్తున్ననూతన మార్పులకు అనుగుణంగా చదువుకోవడంతో పాటు, ఎన్.సి.సి వంటి అంశాలలో క్యాడెట్లుగా చేరి ప్రత్యేక గుర్తింపు పొందాలని కోరారు. మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఐదు అంశాల్లో క్రీడా పోటీలు వారిలో విజ్ఞానం పెరగడానికి క్విజ్ పోటీలు, దేశభక్తి గీతాలు ఆలాపన, వక్తృత్వం,వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలను నిర్వహించామన్నారు. కార్యక్ర మంలో కళాశాల ప్రధాన ఆచార్యులు అశోక్, కేసరి, ఇంచార్జి ప్రిన్సిపాల్ పి.బాలు పాల్గొన్నారు.

సకల దోష నివారణకు అగ్నిహోత్రం

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం పి ఎన్ టి కాలనీ లోని తాతయ్య పండు ఇంటి వద్ద ఆరోగ్య సిద్ధి కోసం,పురాతన కాలం నుండి ఋషి పుంగవులు అనుసరిస్తున్న మార్గాన్ని కొనసాగింపు చర్యగా అగ్నిహోత్రం నిర్వహిస్తున్నామని ఆరా ఫౌండేషన్ అధ్యక్షులు కరిబండి రామకృష్ణ తెలియజేశారు. అగ్నిహోత్రం ద్వారా అనారోగ్య దోషాలు నివారణ అవుతాయని, ఇంటిలో వాస్తు దోషం,గృహ దోషం అనారోగ్య దోషాల నివారణకు ప్రతిరోజు ఉదయం సూర్యోదయ కాలమునందు, లేదా ప్రతిరోజు సూర్యాస్త మయం కాలమునందు ఈ క్రతువు నిర్వహిస్తే అన్ని విధాలా మంచి జరుగుతుందని రామకృష్ణ తెలియజేశారు. ఈ క్రతువులో ఉపయోగించే దాదులన్నీ ఆరోగ్యానికి మేలు చేసేవేనని,శ్వాస కోస సంబంధమైన దీర్ఘకాలిక వ్యాధులకు సైతం ఇది నివారణస్తుందని తాతయ్య పండు దంపతులు తెలియజేశారు

ఈ ఎం హై స్కూల్, విద్యార్థులకు తృతీయ బహుమతి

కలిదిండి,మేజర్ న్యూస్: 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని,ఏలూరు జిల్లా పోలీస్ ఫెడరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కలిదిండి ఈ ఎం హై స్కూల్,విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాలోని తృతీయ బహుమతిని గెలుచుకున్న విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి కొలుసు పార్థసారథి,జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి,జిల్లా విద్యాశాఖ అధికారి. అబ్రహం ప్రశంసా పత్రం, షీల్డ్ అందజేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు,ఉపాధ్యాయ బృందానికి, కర్ర సాము కోచ్ ఏ. మధుకి స్కూల్ కరస్పాండెంట్ సానా వెంకట రామారావు మరియు, చైర్మన్ సానా.మీనా సరస్వతి ప్రిన్సిపాల్ కేజే పాండురంగారావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితుల్ని శిక్షించాలి

పెదవేగి,మేజర్ న్యూస్: సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో ఈ 9వ తేదీన వెస్ట్ బెంగాల్ నందు మెడికో విద్యార్థిని ఆర్‌జికార్ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న డాక్టర్ మౌమితని కళాశాల ఆవరణలో అత్యాచారం చేసి తర్వాత హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కళాశాల యందు ర్యాలీ నిర్వహించారు. దంత కళాశాల నర్సింగ్ కళాశాల ఇబ్బంది విద్యార్థులు పాల్గొని దోషులను కఠినంగా శిక్షించాలని కళాశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్,సెక్రెటరీ ఫాదర్ జి. మోజస్ ఆధ్వర్యంలో నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్వోడిస్ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ వంశీ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి. దేవి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.